## 11

# సంఘము సంస్కృతిని గౌరవించవలెను

## (1 కొరింథీయులకు 11:1-6)

కొరింథీయులకు వ్రాయబడిన పత్రికలోని కష్టమైన వాక్యభాగములలో ఒకటి 11:1-16లో కలదు.[1] ఈ వాక్యభాగములోని కొన్ని వివరాలు గ్రహించుటకు కష్టమైనవైనప్పటికిని - ఉదాహరణకు "దేవదూతలనుబట్టి"[2] స్త్రీ తన తలపై కొంగు వేసికొనవలెనని చెప్పినప్పుడు పౌలు భావమేమైయుండినదో - అందులో గల ముఖ్యమైన ఆలోచనను అవగాహన చేసికొనవచ్చును: వారు ప్రార్థనలు చేయునప్పుడు గాని ప్రవచనములు పలుకునప్పుడుగాని స్త్రీలు వారి తలలపై ముసుగువేసికొనవలెను; పురుషులైతే, ఇందుకు భిన్నముగా, తలపై ముసుగు లేకుండా ప్రార్థించవచ్చును మరియు ప్రవచింపవచ్చును (11:4, 5). కాబట్టి, ఈ వాక్యభాగములో గల భావమేమిటో అవగాహన చేసికొనుట అంత కష్టము కాదు; వాక్యభాగమును నేటి క్రైస్తవులు అన్వయించుకొనడమే కష్టమైన అంశమై యున్నది. ప్రత్యేకముగా, స్త్రీలు ఆరాధనలకు వెళ్లినప్పుడు వారు పురుషులకు లోబడుచున్నారనుటకు గుర్తుగా స్త్రీలు వారి తలలపై ముసుగు వేసికొనవలెనని ఈ వాక్యభాగము బోధించుచున్నదో లేదో అని క్రైస్తవులలో భిన్నాభిప్రాయములున్నవి. సమాజముగా కూడుకొనినప్పుడు స్త్రీ తన తలపై తప్పక ముసుగు వేసికొనవలెనని గట్టిగా నమ్ముచున్న వారున్నారు.[3] స్త్రీ ఆరాధించునప్పుడు తన తలపై ముసుగు వేసికొనవలసిన అవసరం లేదని చెప్పువారు కూడ ఈనాడున్నారు.

ఇంతకూ, ఎవరు సరైనవారు? స్త్రీ తన తలపై ముసుకు వేసుకొనుట గూర్చి మొదటి శతాబ్దములో పౌలు ఇచ్చిన ఆదేశములను ఇప్పుడు ఈ ఇరవై ఒకటవ శతాబ్దములోని క్రైస్తవ సోదరీమణలకు సూటిగా వర్తింపజేయవలెనా? ఆనాడు క్రీస్తునకును సంస్కృతికిని మధ్య నుండిన సంబంధము దృష్ట్యా దానిని పరిగణించుచు, మనము ఈ సమస్యను కొంత విశాల దృక్పథంతో అధ్యయనం చేయాలి. మనము మూడు సర్వసాధారణమైన ప్రశ్నలు వేసికొంటూ వాటికి సమాధానాలిచ్చుచూ ఈ పని చేద్దాము.

### సంస్కృతి అనగానేమి?

క్రీస్తునకును సంస్కృతికిని మధ్య నుండిన సంబంధమును గ్రహించుటకు, "సంస్కృతి" అను పదము, ప్రత్యేకముగా ప్రజలకు సంబంధించిన ప్రతి లక్షణము చేరియున్న జీవనశైలికి - వారి ఆలోచనా ధోరణి, వారు ఒకరితో నొకరు ఎటువంటి సంబంధములు ఏ యే రీతులలో నెలకొల్పుకొందురు, వారు తయారుచేయు వస్తువులేమిటి/వారి వృత్తులేమిటి మొ॥ వివరముల గూర్చిన అర్థమునిచ్చుచున్నదని మనము తెలిసికొనవలెను.

ఉదాహరణకు పట్టణ వాసుల సంస్కృతికిని పల్లె వాసుల సంస్కృతికిని గల తారతమ్యము కొట్ట వచ్చినట్లు అగుపించును. ప్రపంచములోని నానావిధ భాగాల్లో నివసించు ప్రజలు వెర్వేరు విధములైన సామాజిక సంబంధములు కలిగియుందురు; కుటుంబము

మరియు సమాజము నిర్మింపబడు విధానములు మరియు వాటి వివిధ విలువలు ఒక చోట నుండి మరొక చోటికి వెవ్వేరుగా నుండును. ఆఫ్రికా, ఐరోపా, భారత దేశము, మరియు అమెరికా సంయుక్త రాష్ట్రములలో గల ప్రజల ఆలోచనా సరణి రకరకాలుగా ఉంటుంది; వారి విశ్వవ్యాప్త దృక్పథములు మరియు విలువలుకట్టు విధానములు ఒకే విధమైనవి కావు. వాస్తవముగా ఈ ఘోషణలు యుగయుగాలుగా నిలిచియున్న సకల సంస్కృతుల గూర్చిన సత్యములై యున్నవి: ప్రతి ఒక్కటి ఇతర సంస్కృతులకు భిన్నమైనదిగా ఉండును.

## క్రీస్తునకును సంస్కృతికిని గల సంబంధమేమిటి?

ప్రస్తుతకాలమందలి వేలాది సంస్కృతులతో – ప్రపంచ నలుమూలలలో నివసించుచున్న వెవ్వేరు ప్రజాగుంపులలో గల ఈ తరతర జీవన విధానములతో – క్రీస్తు ఎటువంటి సంబంధముగలవాడై యుండును?

*మొదటిగా, క్రీస్తు బలియాగము వలన కలుగు ప్రయోజనములు ప్రతి సంస్కృతికి చెందిన ప్రజలందరికిని అందజేయబడుచున్నవి.* క్రీస్తు అందరి కొరకు మృతిపొందెనని క్రొత్త నిబంధన చెప్పుచున్నదంటే (రోమీయులకు 5:18; 2 కొరింథీయులుకు 5:14), దేవుని విధానమునకు ఏ సంస్కృతియైనను ఏమాత్రమును అన్యమైనది కాదని అది చాటి చెప్పుచున్నది. దేవుడు సకల మానవులను ప్రేమించుచున్నాడు మరియు మనుష్యులందరును రక్షణ భాగ్యమును అందుకొనవలెనని ఆయన అందరినీ ఆహ్యానించుచున్నాడు (ప్రకటన 22:17). కొరింథులో, యూదులు మరియు గ్రీకులు, ధనవంతులు మరియు దరిద్రులు, ఖ్యాతిగలవారు మరియు అపఖ్యాతిగలవారు క్రీస్తు మరియు ఆయన జనుల సహవాసము లోనికి ఆహ్వానింపబడ్డారు.

*రెండవదిగా, దేవుని రాజ్యముతో ఏ సంస్కృతియైనను సమానమని భావింపబడజాలదు.* "నా రాజ్యము ఈ లోకసంబంధమైనది కాదు" అని యేసు ప్రకటించాడు (యోహాను 18:36). సకల సంస్కృతులకు చెందిన సమస్త ప్రజలు పాపము చేసినవారై యున్నారు (రోమీయులకు 3:23); మానవజాతికి నేరము మరియు దుష్కార్యములు చేయుట, స్వార్ధపరత్వతము మరియు అవినీతి యను తెగులు పట్టుకొని యున్నది, "ఈ వక్రతరములో నుండి మిమ్మును మీరు రక్షించుకొనండి" అని పేతురు ప్రజలను హెచ్చరించాడు (అపొస్తలుల కార్యములు 2:40; RSV). ఆ నాటినుండి నేటి వరకును ప్రతి తరము ఒక "వక్ర తరమై" యున్నది.

*మూడవదిగా, ప్రతి సంస్కృతి యొక్క విలువ దేవుని ప్రమాణముల ప్రకారము అంచనా వేయబడవలెను.* దేవుని రాజ్యమునకు ఏ సంస్కృతియైనను సమానము కాదు కాబట్టి, సంస్కృతి సంబంధమైన అలవాట్లను పాటించుటను దేవుడు ఆమోదించుచున్నాడని మనము అనుకొనలేము. కొరింథులో, విగ్రహారాధన మరియు అవినీతి మామూలు నిత్యవ్యవహారములై యుండినవి, కానీ అవి దేవునికి ఇష్టము కాలేదు, కొన్ని సంస్కృతులలో నిత్యకృత్యముగా నరులను బల్యర్పణ చేయు అలవాటు కలదు, ఇతరులు సజీవులై యుండిన విధవరాండ్రను చనిపోయిన వారి భర్తలతోపాటు కాల్చివేసారు లేదా సమాధి చేసారు. కొన్ని సమాజములవారు బహు భార్యత్వమును లేక, స్వలింగ సంపర్కమును ఉమ్మడిగా అభ్యసించారు, మరియు అనేకులు జారత్వమును – అవివాహితులైన స్త్రీ పురుషుల మధ్య జరిగెడు రతి క్రియను – జీవితములో ఒక భాగమే అన్నట్లుగా అంగీకరించారు. ప్రపంచములోని కొన్ని ప్రదేశములలో, అయిష్టముగా జనించిన శిశువులను ఆచారప్రకారము వారి గతికి వారిని గాలికి వదిలేసారు.

ఇటువంటి అలవాట్లు నానావిధ సంస్కృతులలో అంగీకరింపబడినవనునది వాస్తవమైనప్పటికిని వాటిని దేవుడు ఎప్పుడైనను ఆమోదించాడని అర్థము కాదు.

మరొక ప్రక్క, అవి ఏ సంస్కృతికి సంబంధించినవైనా, కొన్ని కోణాలు దేవుని చేత ఆమోదింపబడినవై యున్నవి. ఉదాహరణకు ప్రభుత్వములు చెరుపు చేయువారిని శిక్షించునట్లును మంచి చేయువారికి తగిన బహుమానములు బహూకరించునట్లును దేవుడు ఆమోదించాడు (రోమీయులకు 13:1–7). ఒక సమాజములో గుర్తింపబడిన సౌజన్యపూర్వకమైన సన్మానము మరియు మంచి మర్యాదలు పాటించుటను ఆయన ఖచ్చితంగా ఆమోదిస్తాడు (1 పేతురు 3:8; KJV). కుటుంబములు మరియు సమాజములు స్వజనమును గూర్చి తగు జాగ్రత్త తీసికొనివలెనని ఆయన కోరుచున్నాడని మనమెరుగుదుము (1 తిమోతి 5:8).

సాంస్కృతిక అభ్యాసముల గూర్చి దేవుడే మనుకుంటున్నాడో మనమెలా తెలిసికొనగలము? యేసు క్రీస్తు నందు విశ్వసించువారికి, ఈ ప్రశ్నకు ఒకే ఒక సమాధానమున్నది: దేవుని వాక్యములో, పరిశుద్ధ బైబిలులో గల ప్రమాణములతో వాటిని పోల్చుట ద్వారా మనము సాంస్కృతిక అభ్యాసముల విలువను అంచనా వేయగలము. నర బలులు, విగ్రహారాధన, లేక జారత్వము – లేక సౌజన్యపూర్వక మర్యాద, దయ, మరియు ఉపకారబుద్ధి – గూర్చి దేవుడే మనుకుంటున్నాడో మనము తెలిసికొనగోరినట్లయితే, మనము ఆయన వాక్యమును సంప్రదించవచ్చును. బైబిలు బోధలను మనము పరిగణించినప్పుడు, అత్యధిక సంస్కృతులలో దేవుడు ఆమోదించు ఆనవాయితీలేమిటో ఆయన ఆమోదించని ఆనవాయితీ లేమిటో మనము గుర్తిస్తాము.

అంత్య తీర్పులో, ప్రజలకు వ్యక్తిగతముగా తీర్పు తీర్చబడుతుందే కానీ ఒక సంస్కృతికి చెందిన సభ్యులుగా కాదు (ప్రకటన 20:12–15; 2 కొరింథీయులకు 5:10). చుట్టుప్రక్కల గల ఘోరాతి ఘోరమైన పరిస్థితుల నడుమ కూడ, విశ్వసనీయులైన పరిశుద్ధులు వారు నిత్య రక్షణ పొందినవారగుటకు తగిన విధంగా జీవించగలరు. దీనికి వ్యతిరిక్తముగా, ఉత్తమోత్తమమైన సంస్కృతిలో (దేవుని రాజ్యమునకు ఏదియు సాటిరాని సంస్కృతిలో) సహితము, అనేకులు – నిజముగా అత్యధిక సంఖ్యాకులు (మత్తయి 7:13, 14) – నశించిపోవుదురు.

## **కొరింథీయుల నుండి ఏ యే సూత్రములను నేర్చుకొనగలము?**

క్రీస్తునకును కొరింథీయుల సంస్కృతికిని గల సంబంధమును మనము పరీక్షించి చూచునప్పుడు, సకల యుగములకును సమస్త దేశములకును సరిపడు కొన్ని సూత్రములను మనము నేర్చుకొనగలము.

### **సాంస్కృతికి విపరీత బుద్ధులను తృణీకరించుము**

*కొరింథీ క్రైస్తవులు వారి సాంస్కృతిక విపరీత బుద్ధులను తృణీకరించవలసినవారై యుండిరి.* కొరింథీ ప్రజలు మానవ జ్ఞానమును ప్రేమించారు, కానీ అక్కడుండిన క్రైస్తవులు వారు జ్ఞానము గూర్చి కలిగియుండిన ఉన్నతమైన దృక్పథమును తృణీకరించవలసి యుండెను. కొరింథు పట్టణములోని అనేక మంది ప్రజలు అవినీతి మరియు విగ్రహారాధన విషయములో దోషులై యుండిరి, కానీ ఆ పట్టణములో నుండిన క్రైస్తవులు ఈ జీవన శైలిని పరిత్యజించవలసినవారై యుండిరి (1 కొరింథీయులకు 6:18; 10:14).

ఇదే విధముగా, ఇతర క్రొత్త నిబంధన క్రైస్తవులు వారి సంస్కృతికి సంబంధించిన పాపిష్ఠి కోణములను తృణీకరించవలెనని ఎడతెరపిలేకుండా హెచ్చరింపబడ్డారు. క్రైస్తవులు ఈ లోక మర్యాదను అనుసరింపకూడదని, కానీ మనస్సు మారి నూతన మగుట వలన రూపాంతరము చెంద వలెనని బ్రతిమలాడబడిరి (రోమీయులకు 12;1, 2). “ఇహలోక మాలిన్యము వారికంటకుండ తమ్మునుతాము కాపాడుకొనవలెనని” యాకోబు తోటి సహోదరులకు తెలియజెప్పాడు (యాకోబు 1:27; 1 యోహాను 2:15–17 చూడుము). వారు లోకములో జీవించుచున్నప్పటికిని. వారు “లోక సంబంధులై” యుండ కూడదని యేసు ఆయనను వెంబడించుచుండిన వారితో చెప్పాడు (యోహాను 17:15, 16). అనగా, పాపిష్ఠియైనదై లోక సంబంధమైన ప్రతి విషయమును వారు సమర్థించకుండా త్రోసిపుచ్చుచు వారి చుట్టూర ఉన్నవారికి భిన్నముగా ఉండ కోరబడి యున్నారని మరో మాటలో చెప్పుకొనవచ్చును. మొదటి శతాబ్దమునాటి క్రైస్తవులు లోకమును సంస్కరించుటకు పిలువబడలేదు, కానీ లోకమును తృణీకరించుటకు పిలుపు ఇవ్వబడినది. అట్లయినను, ప్రతి యుగములోని క్రైస్తవులు లోకమునే మార్చి వేయవలెనని ఆశించుటకు బదులుగా లోకములో గల పాపము చేయుట మానుకొనగలుగుటపై వారి మనోదృష్టిని కేంద్రీకరించవలెను.

### సాంస్కృతిక ఆచరణలకు అనుకూలింపజేసుకొనుము

*శాసనములు మరియు అలవాట్లు ఆత్మల రక్షణకు దారి తీసినంత వరకు, కొరింథీ క్రైస్తవులు వారి సాంస్కృతిక ఆచరణలకు* తమ్మును తాము అనుకూలింపజేసుకొనవలసినవారై యుండిరి. పౌలు తననుతాను ఒక మాదిరిగా చూపించుకొనుచున్నాడు. ఆయన “అందరికి అన్నివిధముల” వాడయ్యాడు (1 కొరింథీయులకు 9:22). ఆయన యూదుల రక్షణకు అనుకూలముగా ఉండు నిమిత్తము ఒక యూదుని వలె జీవించుటకు ఉపయోగపడు జీవనశైలిని అవలంబించాడు, ఆయన తనను తాను అన్యుల సంస్కృతికి అనుకూలింపజేసుకొనుట వలన అన్యుల ఆత్మలు క్రీస్తు కొరకు సంపాదింపబడు అవకాశములుండనప్పుడు కూడ అలాగే చేసాడు.

ఆ నాటి క్రైస్తవులకు పౌలు చెప్పి చూపించిన సూత్రమును ఈ నాటి క్రైస్తవులు ఏ సంస్కృతిలోనైనా ఎలా అన్వయించుకొనగలరు? స్పష్టముగా, మనము లోకములో గల పాపిష్ఠి విధానములకు అనుకూలింప జేసికొనలేము; మనము ప్రతి విధమైన పాపమును నిరాకరించవలెను. ఏదిఏమైనా, నశించుచున్న ఆత్మలను చేరునట్లు ప్రయత్నము చేయుటకు అందుబాటులోనున్న అన్ని వనరులను మనము ఉపయోగించుకొన వచ్చును. ఇలా చేయుటకు పౌలుగారికి ఒక అవకాశము ఇవ్వబడియుండినట్లయితే, సువార్తను చాటించుటకు ఆయన అధునాతన సాంకేతిక విజ్ఞానమును చక్కగా సానుకూలింపజేసికొనగలిగి యుండేవాడేనా? పౌలు చేయునట్లే మనము కూడ, “ఏ విధము చేతనైనను కొందరిని రక్షింపవలెనని” “అందరికి అన్నివిధముల వారమగుటకు” వెదకుచూ ప్రజల చెంతకు చేరునట్లు ప్రయత్నించవచ్చును. పౌలు, “యూదుల నిమిత్తము నేను ఒక యూదుడనయ్యాను; అన్యుల నిమిత్తము నేను అన్యుడనయ్యాను” అని చెప్పినట్లు అర్థమగుచున్నది. ఆయన ఈ రోజుల్లో బోధించుచుండినట్లయితే, “భారత దేశములో, భారతీయ క్రైస్తవులకు సరిపడా నేను ప్రవర్తిస్తాను మరియు ప్రకటిస్తాను; ఆఫ్రికా దేశములో, నా ఆఫ్రికా సహోదరులకు అంగీకారమగు రీతిలో

వస్త్రములు ధరిస్తాను మరియు దేవుని ఆరాధిస్తాను" అని చెప్పేవాడేకదా? మనమెక్కడ ఉంటే అక్కడి ప్రజలతో శుభ సందేశమును పంచుకొనుటలో మరి ఎక్కువ కార్యసార్ధకమైన వారమగునట్లు మనము స్థానిక ఆచరణలను అనుకూలింపజేసికొనవలెను.

### సాంస్కృతిక నీతివర్తనములను పాటించుము

*కొరింథు క్రైస్తవులు స్థానిక నీతివర్తనములను పాటించవలసి యుండినది.* అనగా, వారు కొరింథీయుల సాంస్కృతిక అభ్యాసములు దేవుడు కోరుచుండిన ప్రవర్తనతో ఘర్షన పడనంత వరకు వాటిని అంగీకరించవలసి యుండినది. వారు క్రైస్తవులై యున్నారు, గనుక ఇతరులను ఏలు నియమ నిబంధనలను పాటించుటకైనను పాటించక పోవుటకైనను స్వతంత్రులని గాని సామాజిక ప్రమాణములను పాటించనవసరము లేదని గాని వారనుకొనకూడదు.

స్పష్టముగా, ఆరాధన సమయంలో స్త్రీ తన తలపై ముసుగు వేసికొనుట కొరింథులో వాడుకయైయుండినది.[4] ముసుగు వేసుకొనని స్త్రీ తన భర్తను అగౌరవపర్చినట్లే. కొరింథులోని క్రైస్తవులు, "మనమిప్పుడు క్రైస్తవులమై యున్నాము; మనము క్రీస్తునందు స్వతంత్రులమై యున్నాము. కాబట్టి మనము మన పోరుగువారైన అన్యుల వాడుకల చేత నిర్బంధింపబడి యున్నవారము కాము, గనుక మన స్త్రీలు ప్రార్థించునప్పుడుగాని ప్రవచించునప్పుడుగాని తలపై ముసుగు వేసికోనక్కర్లేదు" అని తర్కించి యుందురు. బహుశ, స్త్రీలు మరియు పురుషులు క్రీస్తునందు సమానులే (గలతీయులకు 3:28 చూడుము), గనుక క్రైస్తవులైన స్త్రీలపై సమాజము పెట్టిన ఆంక్షల నుండి వారు స్వతంత్రులే అని కూడా వారు అలోచించి యుందురు.

క్రీస్తునందున్నంత మాత్రాన అది వారిని సాంస్కృతిక ఆకాంక్షల నుండి స్వేచ్ఛాపరులను గావించలేదని కొరింథీయులు తెలిసికొనవలెనని పౌలు బహుగా ఆశించాడు; వారు తమ భర్తలకు లోబడుచున్నారని చూపించుటకు స్త్రీలు స్థానిక ఆచారములను అనుసరించవలసి యుండినది. స్త్రీలు తలపై ముసుగు లేకుండా ప్రార్థించకూడదనియు ప్రవచింపకూడదనియు ఆయన వారికి ఉద్భోధించాడు. ఆయన చెప్పుచుండినట్లు తలపై ముసుగు లేకుండా ప్రార్థించిననూ ప్రవచించిననూ అది తన "తల"కే, తన భర్తకే అగౌరవము కలుగజేయును (11:5); అలా చేయుట ద్వారా అమె యిక నుండి తన భర్తకు లోబడుట లేదని పరోక్షంగా తెలియజేప్పుచున్న సంగతికి సమానమైనది. లోబడి యుండుట గూర్చిన సూత్రము – స్త్రీ తన భర్తకు, పురుషుడు క్రీస్తునకు, క్రీస్తు దేవునికి లోబడి యుండుట (11:3) – ఒక నిత్య సూత్రమై యున్నది. తలపై ముసుగు వేసికొనుట కొరింథీ సమాజములో ఈ సూత్రమును ప్రతిబింబించినందు వలన, క్రైస్తవ స్త్రీలు ముసుగు వేసికొను వాడుకను నిరాకరించ కూడదు.[5] అలాగని, స్రీలు పురుషుల కంటె తక్కువైనవారని పౌలు చెప్పలేదు. స్త్రీ గాని పురుషుడు గాని ఒకరిని కాదని మరొకరు స్వతంత్రులు కారు. వాస్తవమునకు, ప్రతి పురుషుడును స్త్రీని బట్టియే తన ఉనికి కలిగియున్నాడు (11:11, 12). అట్లయినప్పటికిని, స్త్రీలు లోబడి యుండవలెనని పౌలు చెప్పాడు.[6]

### అన్వయము

ఈ పరిశీలనలన్నీ కూడ మనము మొదలుపెట్టిన ప్రశ్న యొద్దకు మనలను నడి

పించుచున్నవి: కొరింథులోని క్రైస్తవులు తలపై ముసుగు ధరించుటకు సంబంధించిన స్థానిక వాడుకను పాటించుట అవసరమైనదై యుండినట్లయితే, మనము కూడ అలాగే చేయాల్సిన అవసరం ఉన్నదా? నిర్దుష్టముగా, నేటి కూడికలలో స్త్రీలు దేవుని ఆరాధించునప్పుడు తప్పనిసరిగా వారి తలపై ముసుగు వేసికొనవలసినదేనా?[7] జవాబు, "లేదు."

*"అది అగౌరవమే అయినట్లయితే ..."* సాంస్కృతికపరమైన ప్రమాణమేమై యున్నది? నేడు అమెరికా దేశములోని స్త్రీలు ఆరాధన సమయంలో తలపై ముసుగు వేసికొనవలసిన అవసరత లేదు ఎందుకనగా కొరింథీయులకు ఇవ్వబడిన ఆజ్ఞ అది వారి సాంస్కృతిక పరమైన ప్రమాణముల ఆధారంగా ఇవ్వబడినది మరియు ఈ అవసరతను వారు అర్థంచేసికొన్నారు. స్త్రీలు వారి తలపై ముసుగు వేసికొనవలసిన అవసరత వారు నివసించు ప్రాంతము లేక ప్రదేశములోని సంస్కృతిని బట్టి మాత్రమే విధింపబడుచున్నది.

పౌలు ఇలా వ్రాస్తున్నాడు,

> ఏ స్త్రీ తలమీద ముసుకు వేసికొనక ప్రార్థన చేయునో లేక ప్రవచించునో, ఆ స్త్రీ తన తలను అవమానపరచును; ఏలయనగా అది ఆమెకు క్షౌరము చేయబడినట్టుగానే యుండును. స్త్రీ ముసుకు వేసికొననియెడల ఆమె తల వెంట్రుకలు కత్తిరించుకొనవలెను, కత్తిరించుకొనుట యైనను క్షౌరము చేయించుకొనుటయైనను స్త్రీ కవమానమైతే ఆమె ముసుకు వేసికొనవలెను (11:5, 6).

స్త్రీ తన తల వెంట్రుకలను కత్తిరించుకున్నా లేక క్షౌరము చేసికొన్నా అది ఎలా ఉంటుందో పోల్చి చూపించుచూ స్త్రీ తన తలపై ముసుగు వేసికొనకుండుట ఎంత అవమానకరమైనదో పౌలు ఉదాహరణముగా వర్ణించాడు. "స్త్రీ తన తల వెంట్రుకలు కత్తిరించుకొనుటగాని క్షౌరము చేసికొనుటగాని ఆమెకు అవమానమైతే" అలాంటప్పుడు తలపై ముసుగు లేకుండా ప్రార్థించుట లేక ప్రవచించుట కూడ అవమానకరమైన అంశమే ఔతుంది. స్త్రీ తన తల వెంట్రుకలు కత్తిరించుకొనుటయైనను క్షౌరము చేసికొనుటయైనను ఆమెకు అవమానమని కొరింథీయులు ఆయనతో ఏకీభవించినందునుబట్టి ఆయన చేయుచున్న తర్కము ఆయన ఆశించుచుండిన సత్ఫలితముల నిచ్చునని పౌలుకు తెలియును. స్త్రీ తన తల వెంట్రుకలను కత్తిరించుకొనుట ఆమెకు అవమానమే అని నమ్మేవారి నడుమనే పౌలు తర్కము అన్వయింపబడును.

"మీలో మీరే యోచించుకొనుడి: ..." "మీలో మీరే యోచించుకొనుడి; ... పురుషుడు తలవెంట్రుకలు పెంచుకొనుట అతనికి అవమానమని, స్వభావసిద్ధముగా మీకు తోచునుగదా? ..." అని వ్రాసినప్పుడు పౌలు తన పత్రికను చదువనై యుండిన కొరింథీయులను వారి సాంస్కృతిక గ్రహింపు ప్రకారంగా మరలా విన్నవించుకొనుచున్నాడు ...?" (11:13–15). పురుషుడు పొడుగాటి వెంట్రుకలు కలిగియుండుట అవమానమని "ప్రకృతి" ప్రతి నిత్యము ప్రతి స్థలములోని ప్రజలకు బోధిస్తుందా? కొన్ని సంస్కృతులలో వారి ఆనవాయితీగా, పురుషులు, ఇతర సంస్కృతుల లోని పురుషుల కంటె పొడుగాటి వెంట్రుకలు కలిగియుందురు. ఒక స్త్రీ తన వెంట్రుకలను పొడుగుగా పెంచుకొనినట్లు పురుషుడు పొడుగాటి వెంట్రుకలు కలిగియుండుట అది అస్వాభావికమని పౌలు నొక్కి వక్కాణించాడు.[8] ఏ కోణంలో నుండి చూచినా పురుషుడు, పురుషుని వలెనే మరియు స్త్రీ, స్త్రీవలెనే అగుపించవలెనని సంస్కృతి ఆశించుచుండిన అంశము ఆధారంగా ఆయన సహేతుకంగా తర్కించుచున్నాడు.

అంతమాత్రమేగాక, కొరింథు పట్టణములోని ఏ స్త్రీయైనను తన తలపై ముసుగు

వేసికొననట్లయితే ఆమె తన భర్తకు లోబడుట లేదని సూచించినది. ఉదా॥ అమెరికా దేశంలో, ఒక స్త్రీ తన తలపై ముసుగువేసికొన్నట్లయితే ఆమె తన భర్తకు లోబడుచున్నదని అది సూచించునా? లేదా, ముసుకు వేసికొననట్లయితే, ఆమె తన భర్తకు లోబడుట లేదని అర్థమా? జవాబు – "లేదు"; కానీ కొన్ని సంస్కృతులలో జవాబు, "ఔను" అయియుండును. పౌలు తర్కము సంస్కృతుల ప్రమాణములపై ఆధారపడియున్నది గనుక, స్త్రీ తన తలపై ముసుగు వేసికొనుట కొరింథులో సహేతుకమైనదై యుండినట్లు – అనేక చోట్లలో – లేదు గనుకను, స్త్రీలు ప్రార్థించునప్పుడుగాని ప్రవచించునప్పుడుగాని వారి తలపై ముసుగు వేసికొనవలెనను ఈ నిర్దుష్టమైన అవసరతయిక వర్తించదు.

కొరింథీయులు పాటించవలెనని నొక్కిచెప్పిన వివరము వెనుక దాగియున్న సూత్రము యింకా వాస్తవమైన విషయమే అయియున్నది: నేడు కూడ స్త్రీలు వారి భర్తలకు లోబడి యుండవలెను. ఒక ప్రత్యేకమైన సంస్కృతిలో, స్త్రీ తన భర్తకు లోబడుచున్నదని ఏదైన ఒక వాడుక సూచించుచున్నట్లయితే, క్రైస్తవులు ఆ వాడుకను పాటించవలెను. స్త్రీ తన భర్తను గౌరవించుచున్నదని తెలియజేయుటకు ముసుగు ధరించవలెనని ఒక సంస్కృతి ఆజ్ఞాపించుచున్నట్లయితే, ఆ సమాజములో సహవసించు క్రైస్తవ స్త్రీ సహితము ముసుకు ధరించుట సమంజసమైన సంగతి యగును.

ఈ సూత్రమును యింకా కొంచెము విస్తృతంగా విచారించవచ్చును. "పవిత్రమైన ముద్దు పెట్టుకొని, మీరు ఒకరికి ఒకరు వందనములు చేసికొనుడి" అని క్రొత్త నిబంధన కాలము నాటి క్రైస్తవులకు ఆదేశింపబడినది (1 కొరింథీయులకు 16:20ఎ; రోమీయులకు 16:16). అలాగైతే మనము ఈ అజ్ఞకు ఏ విధంగా లోబడుదాము? నేను నివసించుచున్న చోట, ప్రజలు సాధారణంగా ముద్దుపెట్టుకొనుటతో ఒకరికి ఒకరు వందనములు చెప్పుకొనరు; అతి తరుచుగా, కరచాలనము చేసికొనుటతో తెలియజెప్పుకొందురు, బహుశ మనము మన స్వీయ సాంస్కృతిక మార్యాదలను పాటించుట ద్వారా మనము ఒకరికొకరము వందనములు తెలియజేసుకొనుట యుక్తమైనదై యుండును. ఒక సంస్కృతిలో, మనము పవిత్రమైన ముద్దు పెట్టుకొనుట ద్వారా ఒకరికొకరము వందనములు తెలియజెప్పుకొనవలెనని దాని అర్థమై యుండును; మరొక సంస్కృతిలో, కరచాలనము చేయుట సరిపోవచ్చును; మరొక సంస్కృతిలో, సంస్కృతిపరంగా అందరికీ ఆమోదయోగ్యమైన ఇతర పద్ధతి కావచ్చును.

ఆజ్ఞ మాత్రం అలాగే నిలిచి యుంటుంది, కానీ ఈ అజ్ఞ అమలు చేయబడు విధానము స్థానిక ఆనవాయితీలపై ఆధారపడి యుండును. ప్రతి యొక్క క్రైస్తవుడు తన స్వంత సంస్కృతిలో గల ప్రమాణములను మరియు మర్యాదలను గౌరవించవలెను.

## ముగింపు

ఈ అధ్యయనమును మనము ముగించుచుండగా, క్రైస్తవుడు తన సంస్కృతితో కలిగియుండు సరియైన సంబంధము సంఘ సమస్యలను పరిష్కరించుటకు ఎలా సహాయంచేస్తుందని మనము ప్రశ్నించుకొనవచ్చును. సంఘ సమాజములలో తలెత్తు అనేక సమస్యలు క్రీస్తునకును సంస్కృతికిని మధ్య గల సంబంధమును సభ్యులు అపార్థము చేసికొనుటపై ఆధారపడియున్నవనునది దీనికి జవాబై యున్నది. వారి సంస్కృతిని దేవుని రాజ్యముతో సమానముగా ఎంచవలెనని క్రైస్తవులు ఒక తప్పు అభిప్రాయమును

కలిగియుండవచ్చును. సువార్త ప్రకటన నిమిత్తము వారు ప్రవేశించు చోట్లలో నెలకొని యుండు స్థానిక సంస్కృతికి తమ్మునుతాము అనుకూలింపజేసికొనుటకు మిషనరీలు కొన్ని పర్యాయములు విఫలులౌదురు. సాంస్కృతిక మర్యాదలను పాటించుటకు విఫలులగుట వలన, వారు అనుకోకుండానే ఇతరులను అన్యాక్రాంతము చేయుచుందురు.

కాలంచేత ప్రభావితముకాక అనంతకాలము నిలిచియుండు క్రొత్త నిబంధనలోని సూత్రములకును ఈ సూత్రములు నివేదింపబడిన సాంస్కృతిక ఉదాహరణములకును మధ్య గల భేదమును సంఘ సమాజములవారు విచక్షణాపూర్వకంగా వివేచించరు గనుక సమస్యలు ఏర్పడుట సహజమే. లోబడియుండుట ఒక కాలమునకు పరిమితముకానిదైన సూత్రమై యున్నది, కానీ తలపై ముసుగు వేసికొనుట మనము మరచిపోకుండా ఎల్లకాలము కొనసాగించ నవసరములేని ఒక సాంస్కృతిక పరిస్థితియై యున్నది. కాలమునకు పరిమితము కానిదైయున్న సూత్రమునకును – క్రైస్తవ యుగాంతము వరకు మాత్రమే ఉపయోగములో ఉండవలెనని ఉద్దేశింపబడిన సూత్రమునకును – మొదటి శతాబ్దములో సంఘమునకు మాత్రమే అన్వయింపబడిన సూత్రమునకును మధ్యగల వ్యత్యాసమును సంఘ నాయకులు, బోధకులు, ఉపదేశకులు మరియు ఇతర సభ్యులు విచక్షణాపూర్వకంగా వివేచించుటకు నేర్చుకొనగలిగినట్టయితే, అనేక సమస్యలను సులభంగా తొలగించుకొనవచ్చును లేదా సునాయాసముగా పరిష్కరించుకొనవచ్చును. తత్ఫలితంగా, సంఘము ఎక్కువ సమాధానముతో సంతోషించును తక్కువ సంఘర్షణతో సంక్షోభము లేనిదై యుండును.

---

సూచనలు

[1]విగ్రహాలకు అర్పింపబడిన పదార్థములను తినుట గూర్చి పౌలు చేయుచున్న చర్చను మొదటి వచనము ఒక ముగింపుకు తెచ్చుచున్నది. ఆయన తన స్వప్రయోజనమును వెదకుటలేదు కానీ "అనేకులు రక్షింపబడవలెనని" కోరుచున్నాడని చెప్పిన తరువాత, "మీరు నన్ను పోలి నడుచుకొనుడి" అని పై మాటలకు చేర్చాడు. 2వ వచనము అటు తరువాతనున్న చర్చకు – 11వ అధ్యాయములోనే గాక, పత్రికయందలి మిగిలిన భాగమంతటికి ఒక ఉపోద్ఘాతముగా ఉంటున్నది. వారు ఆయనను జ్ఞాపకముంచుకొన్నందుకును, వారి విశ్వాసము మరియు అభ్యాసములు సర్వసాధారణంగా ఆయన బోధించిన బోధలననుసరించినవై యున్నవని సూచించుచూ, పౌలు వారికి బోధించిన "పారంపర్యములను గట్టిగా పట్టుకొని వాటిని పాటించుచున్నందుకును" అయన కొరింథీయులను ప్రశంసించాడు. ఏదిఏమైనా, వాటిని సూచించుటకు పౌలు ధైర్యముతో ముందుకు వెళ్లుచున్నట్లుగా, వారి ఆరాధనా విధానము మరియు సిద్ధాంతముల గూర్చి కొరింథు సంఘములో కొన్ని సమస్యలుండినవి. [2]"ఈ ప్రకటన అస్పష్టముగా నున్నది మరియు సిద్ధాంతములు కోకొల్లలు" అని Marion L. Soards చెప్పాడు. (Marion L. Soards, *1 Corinthians* New International Biblical Commentary [Peabody, Mass.: Hendrickson Publishers, 1999], 225). W. Harold Mare ఈ క్రింది భావమును సలహా ఇచ్చుచున్నాడు: "స్త్రీ ఆరాధనలో తన తలపై సరియైన రీతిలో ముసుగు వేసికొనినప్పుడు ఆమెకు కొంత మేరకు అధికారమున్నది *exousi* ఆమె ఆరాధనలో పాల్గొనుచుండిన (మంచి) దేవదూతలకు గౌరవమును చూపించుచున్నది" (W. Harold Mare, "1 Corinthians," in Frank E. Gaebelein, ed., *The Expositor's Bible Commentary,* vol. 10, Romans–Galatians [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1976], 256). [3]David Lipscomb, *A Commentary on the New Testament Epsitles,* vol. 2, *First Corinthians*, ed. J. W. Shepherd (Nashville: Gospel Advocate Co., 1935; reprint, 1960), 167. [4]యూదా ప్రజలు, రోమీయులు మరియు గ్రీకులు (స్త్రీలు మరియు పురుషులు) ఆరాధన సమయంలో తలపై ముసుగులు ధరించుటకు సంబంధించిన వాడుకల గూర్చిన పరిశోధనలను పండితులు విస్తృతంగా చేసారు. కొరింథులోని ఈ పరిస్థితి గూర్చి మనకు అందుబాటులో ఉన్న శ్రేష్టమైన ఉదాహరణము ఈ వాక్యభాగములోనిదే. [5]స్త్రీలు తలపై ముసుగు వేసికొనవలసినదే యని నిరూపించుటకు పౌలు నాలుగు విధములైన తర్కములను ఉపయోగించాడని నీల్ ఆర్. లైట్‌ఫుట్‌గారు సూచించారు: (1) దైవజ్ఞాన వేదాంత శాస్త్ర తర్కము – "పురుషుడు చేయబడిన తరువాతనే స్త్రీ చేయబడినందునుబట్టి స్త్రీలు

పురుషులకు లోబడి యుండవలెను"; (2) దేవదూతలు సంబంధమైన తర్కము – "దేవదూతలనుబట్టి" స్త్రీలు తలపై ముసుగు వేసికొనవలెను"; (3) సామాజిక తర్కము – "స్త్రీలు తలపై ముసుగు వేసికొనవలెనని సమాజము కోరుచున్నది గనుక స్త్రీలు ముసుగు వేసికొనవలెను"; మరియు (4) క్రైస్తవ సంఘ సంబంధమైన తర్కము – సంఘములన్నిటిలోను ఇదోక వాడుకయై యుండినది" (11:16 చూడుము). (Neil R. Lightfoot, "Women, Headdress, Long Hair, Etc.–1 Corinthians 11:2ff," *Abilene Christian College Lectures* [1975], 138-40.) [6]ఈ సూత్రము క్రొత్త నిబంధనలో నిలకడగా బోధింపబడినది. ఎఫెస్సీయులకు 5:23, 24; కొలొస్సీయులకు 3:18; 1 పేతురు 3:1 చూడుము. [7]పురుషులు తలపై ముసుగు వేసికొనకూడదు మరియు స్త్రీలు వేసికొనవలెనను ఈ రెండు అవసరతలు మనము అధ్యయనము చేయుచున్న వాక్యభాగములో ఉన్నవి గనుక పురుషులు వారి తలపై ముసుగు వేసికొనకుండుటయా మరియు స్త్రీలు వారి తలపై ముసుగు వేసికొనవలసినదేనా అని ప్రశ్నించుకొనుట బహుశ ఎక్కువ ఖచ్చితమైనదై యుండును. Richard E. Oster, Jr., పురుషులు వారి తలపై ముసుగు వేసికొనుట మరియు స్త్రీలు వేసికొనక యుండుట కొరింథులోని సమస్యయై యుండవచ్చునని నొక్కి వక్కాణించాడు. (Richard E. Oster, Jr., *1 Corinthians,* The College Press NIV Commentary [Joplin, Mo.: College Press Publishing Co., 1995], 260-63.) [8]మపురుషుడు పొడుగాటి వెంట్రుకలు కలిగియుండుట వానికి అవమానమను అంశము గూర్చి ఇక్కడ జరుగుచున్న తర్కము ఈ రోజుల్లో పురుషులు పొడుగాటి వెంద్రుకలు కలిగియుండుట పాపిష్ఠియైన పరిస్థితి యని దానంతట అదే రుజువు చేయుచున్నది.